W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

6-2-2026





04

## రోడ్డు ప్రమాదాల నివారణకు  చర్యలు చేపట్టాలి

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.



06

## అశ్వరావుపేట మున్సిపాలిటీపై

# కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి



అశ్వరావుపేట మున్సిపాలిటీ మీద కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి మంత్రి పొంగులేటి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఆయన గురువారం అశ్వారావుపేట మున్సిపాలిటీ లో  ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న తో కసలి కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షం అభ్యర్థుల విజయం కాంక్షిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎంతో ఉత్కంఠగా ఎదురు చూసిన ఫలితాల్లో మొట్టమొదటిగా ప్రకటించిన నియోజకవర్గం ఈ అశ్వారావుపేట. అలా మొదలైన విజయప్రస్థానం ఒక్కొక్కటిగా గెలుపొందుతూ  తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది అని  అన్నారు.అదే ఉత్సాహంతో ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న 22 మందిలో 21 కాంగ్రెస్, మిత్రపక్షం 1సిపిఎం తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీ  ఓట్లతో గెలిపించాలి అని కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్ష ఓటర్లను కోరారు.



## వైరా మున్సిపాలిటీలో

# కదం తొక్కిన గులాబీ దళం

### నామ, పువ్వాడ, తాత మధు  రోడ్ షోకు భారీ స్పందన



04

వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్, సీపీఎం అభ్యర్థులు విజయాన్ని కాంక్షిస్తూ గురువారం బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత  నామ నాగేశ్వరరావు, వైరా మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ఆధ్వర్యంలో జరిగిన రోడ్ షోకు భారీ స్పందన లభించింది. అధిక సంఖ్య లో నాయకులు, కార్యకర్తలు పాల్గొని రోడ్ షో ను విజయవంతం చేసారు. ఈ సందర్బంగా ముందుగా వైరా ఎస్టీ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. అనంతరం పట్టణంలోని వివిధ వార్డుల్లో పర్యటించి ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

వైరా , మహా



06

## కాపా చంద్రకళ గెలుపు కోసం ఎమ్మెల్యే రాందాస్ ప్రచారం

వైరా  మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం  వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ వైరాలో ప్రచారం నిర్వహించారు. ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి డాక్టర్ కాపా చంద్రకళ విజయాన్ని కాంక్షిస్తూ ఆయన ప్రచారం చేపట్టారు.



05

## కార్పోరేషన్‌పై ఎర్రజెండా ఎగరాలి

ఈ ఎన్నికల్లో ఘనం విజయాన్ని సాధించి కొత్తగూడెం కార్పోరేషన్పై ఎర్రజెండా ఎగురవేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి

## మాయ మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

## కాంగ్రెస్ సర్కార్ పనితీరుపై మండిపడ్డ ఎంపీ వద్దిరాజు





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** ఈనెల 11వ తేదీన జరగనున్న కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్కు బుద్ధి చెప్పి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని రాజ్యసభ సభ్యుడు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. గులాబీ పార్టీ అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ ఎంపీ రవిచంద్ర గురువారం కొత్తగూడెంలోని 10వ డివిజన్ బూడిదగడ్డ, 58వ డివిజన్ హనుమాన్ బస్తీ, 25వ డివిజన్ ఏ పవర్ హౌస్ బస్తీలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు పలుచోట్ల ప్రజలను ఉద్దేశించి ఉత్తేజిత ప్రసంగం చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పాలనలో అన్ని రంగాలలో రాష్ట్రం గొప్పగా అభివృద్ధి చెందగా కాంగ్రెస్ ప్రభుత్వంలో అధోగతి పాలవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలకులు అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పూర్తిగా మర్చిపోయారని ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని ఆందోళన చెందారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన సాగుతున్నదని ఇది కేసుల పోలీసుల ప్రభుత్వం ఆయన వ్యాఖ్యానించారు. అక్రమ కేసుల బనాయింపు విచారణలు బెదిరింపులు అదిరింపులు వేధింపులు అరెస్టులకు భయపడబోమని ప్రజలకు కొండంత అండగా కేసీఆర్ ఉన్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ అని పాలకుల పనితీరును ప్రజలు నిశితంగా గమనిస్తున్నారన్న విషయాన్ని డీజీపీ శివధర్ రెడ్డి గుర్తించుకుంటే మంచిదన్నారు. ప్రజలు కేసీఆర్ రెండేళ్ల పాలనను, రేవంత్ రెడ్డి రెండేళ్ల ప్రభుత్వాన్ని పోల్చి చూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులకు భంగపాటు తప్పదని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ, మాజీ వైస్ ఛైర్మన్ వేల్పుల దామోదర్, అభ్యర్థులు వేల్పుల వీరమ్మ, ఏమునూరి శివకృష్ణ, వేముల ప్రసాద్ బాబు, నాయకులు కొట్టి వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, నవతన్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి వేడుకలకు గోడపత్రికల ఆవిష్కరణ

**మణుగూరు, మహా:** ఈ నెల 15న నిర్వహించనున్న మహాశివరాత్రి మహోత్సవాల నేపథ్యంలో మణుగూరు నీలకంఠేశ్వర స్వామి ఆలయ గోడపత్రికలను గురువారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అద్దంకి నరేష్, డిటి రామారావు ముఖ్య అతిథులుగా పాల్గొని గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శేషయ్య మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. శివరాత్రి రోజున ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రామచంద్ర శర్మతో పాటు కమిటీ సభ్యులు కూచిపూడి బాబు, పాతూరి వెంకన్న, తోటకూరి గోపయ్య, మల్లేడి భాస్కర్, మల్లేడి లాలయ్య, తమ్మినేని శ్రీనివాసరావు, ఈరెల్లి కోటయ్య, ఈరెల్లి అచ్చయ్య, ఆముదాల శ్యామల, పరస సత్యనారాయణ, శ్రీనివాసరాజు, పేమ్మసాని సుబ్బారావు, మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బద్దం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మహాశివరాత్రి మహోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## బిజెపి అభ్యర్థి విద్యాసాగర్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 58వ డివిజన్ బీజేపీ అభ్యర్థి దేవులపల్లి విద్యాసాగర్ విజయాన్ని కాంక్షిస్తూ ఆ డివిజన్లో గురువారం ఎన్నికల ఇంచార్జి ధర్మారావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జీవీకే మనోహర్ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కొత్తగూడెంకు రూపాయి రాలేదనే విమర్శించారు. కార్పొరేషన్ లో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే కొత్తగూడెం అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. కొత్తగూడెం పట్టణంలో జరిగిన ప్రతి పని కేంద్రం నిధులతోనే జరిగిందని తెలిపారు. ప్రజల కోసం నిత్యం పని చేసే నిజాయితీ నిబద్ధత కలిగిన బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కొత్తగూడెం మరింత అభివృద్ధి చెందాలన్నా, మరిన్ని నిధులు రావాలన్నా బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉందన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మీద బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాంధీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్






**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోడౌన్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కారేపల్లి, మహా:** సింగరేణి మండల పరిధిలోని దుబ్బతండాలో అనారోగ్యంతో మృతి చెందిన గుగులోత్ ద్వాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎల్ఐసి రమేష్ అండగా నిలిచారు.మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి మూడు వేల రూపాయలు వితరణగా అందజేశారు.ఈ సందర్భంగా ఎల్ఐసి రమేష్ మాట్లాడుతూ దుబ్బ తండా గ్రామపంచాయతీ పరిధిలో కష్టాల్లో ఉండే కుటుంబాలకు అండగా నిలిచి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని తెలిపారు. ఎల్ఐసి రమేష్ వెంట కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గణేష్, భూక్యా నందు,భూక్యా భాష్య,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా నిలిచిన సర్పంచ్ కిరణ్ నాయక్

**కారేపల్లి, మహా:** మండల పరిధిలోని దుబ్బ తండ గ్రామంలో గుగులోతు రాంబాబు (ప్రేమ్),గుగులోత్ శంకర్ ల మాతృమూర్తి గుగులోతు ద్వాలి మృతి చెందారు వారి భౌతికాయాన్ని గంగారం తండా సర్పంచ్ నూనవత్ కిరణ్ కుమార్ నాయక్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కిరణ్ నాయక్ వారి కుటుంబాన్ని ఆర్థిక సాయ అందజేశారు



# అధికారం లేని ప్రత్యర్థులతో అభివృద్ధి సాధ్యమా?

- స్వతంత్రుల ముసుగులో వస్తే నమ్మకండి
- శీనన్న మనిషిని అని చెప్పుకుంటే బుద్ధి చెప్పండి
- అధికారం మనది.. అభివృద్ధి చేసేది మనమే
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** అధికారం లేని ప్రత్యర్థులతో అభివృద్ధి సాధ్యమా అని ఈ విషయాన్ని గమనించి ఎన్నికల వేళ స్వతంత్రుల ముసుగులో వచ్చే కొత్త అవతారాలను నమ్మవద్దు అని "నాకు శీనన్న తెలుసు, ఆయనకు నేను సన్నిహితుడిని అంటూ మీ ముందుకు వచ్చే వారు ఎవరికీ దగ్గర కాదు అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పలు డివిజన్లలో నిర్వహించిన రోడ్ షోలలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. రాజకీయ లబ్ధి కోసం సొంత మనుషులమని చెప్పుకునే వారి పట్ల కార్యకర్తలు ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

## అధికారం లేని వారికి ఓటెందుకు..?

ప్రతిపక్షాల తీరును ఎండగడుతూ.. ప్రభుత్వం మనది అధికారం మనది అభివృద్ధి చేసే సత్తా కూడా మనకే ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కనీసం అధికారం చేతిలో లేని ప్రత్యర్థులు ప్రజలకు ఏం చేస్తారని ప్రశ్నించారు. వారు ఏ విధంగా అభివృద్ధిని తీసుకువస్తారని అన్నారు. అభివృద్ధి చేయాలన్నా, నిధులు తేవాలన్నా అది అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని స్పష్టం చేశారు.

## ఇండ్లు ఇచ్చేది నేనే..పట్టాలు ఇచ్చేది నేనే..

గృహ నిర్మాణం, రెవెన్యూ శాఖలు తన వద్దే ఉన్నాయని గుర్తు చేస్తూ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చే అధికారం తనకు ఉందని పొంగులేటి పేర్కొన్నారు. ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రారంభిస్తామని అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారం మన దగ్గర ఉన్నప్పుడు ప్రత్యర్థుల మాటలకు తావులేదని కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.

### సైనికుల్లా కదలండి..

కాంగ్రెస్ - సీపీఎం కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఒక్కో కార్యకర్త రేవంత్ రెడ్డిలా, పొంగులేటిలా మారి విపక్షాల కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. స్వతంత్రుల ముసుగులో వస్తున్న మోసకారి శక్తులకు ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి కొత్తగూడెంపై హస్తం జెండా ఎగురవేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థులు సిపిఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉత్తరా నక్షత్ర వేళ..

## అయ్యప్ప స్వామి మహాప్రసాదం..

**మణుగూరు, మహా:** హరిహరసుతుడు శ్రీ అయ్యప్ప స్వామి వారి జన్మ నక్షత్రం ఉత్తరా నక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకొని గురుస్వాముల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురంలోని శ్రీ వైకుంఠ సీతారామచంద్ర స్వామి ఆలయ ఆవరణలో, అయ్యప్ప స్వామి పీఠం ఎదుట అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. అదేవిధంగా అశ్వాపురం మండలంలోని అరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో సుమారు 30 మంది వృద్ధులకు రుచికరమైన వంటకాలతో అన్నదానం చేశారు. కార్యక్రమానికి ముందు అర్చకులు గణపతి మంత్రోచ్చారణతో అయ్యప్ప స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రతి నెల ఉత్తరా నక్షత్ర రోజున వివిధ పీఠాలు, వృద్ధాశ్రమాల్లో మహా అన్నదాన కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు గురుస్వాములు తెలిపారు. అయ్యప్ప స్వామి మహాప్రసాదం స్వీకరించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నియోజకవర్గ స్థాయి క్రీడలకు శ్రీకారం..



**మణుగూరు, మహా:** పినపాక నియోజకవర్గ స్థాయి సీఎం కప్--2025 క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమం మణుగూరు మండల జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ లు పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆరోగ్యం, జట్టు ఐక్యత భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత యువత తమ ప్రతిభను వెలికితీసే వేదికగా సీఎం కప్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎస్కే రహీం పాషా, ఉకే కృష్ణవేణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఎం చారీ, బొజ్జా త్రిమూర్తులు, ఎండి యాకూబ్, మండల అధికారులు పల్నాటి వెంకటేశ్వర్లు, వీరస్వామి, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఇ ఒ కి సమ్మె నోటీసులు ఇచ్చిన పంచాయతీ కార్మికులు

**తల్లాడ, ఫిబ్రవరి, 5 ( మహా):** స్థానిక తల్లాడ మండల కేంద్రంలో తల్లాడ గ్రామపంచాయతీ సిబ్బంది మరియు కార్మికులపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక పారిశ్రామిక విధానాల వల్ల ప్రజలు కార్మికులు కార్మిక వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించిన జాతీయ కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు 2026 ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో పాల్గొనాలని సిఐటియు యూనియన్ అనుబంధ కార్మికులు ఈరోజు సమ్మె నోటీసును తల్లాడ గ్రామపంచాయతీ ఈవో గారికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో షేక్ చాంద్ పాషా, సురేందర్ రెడ్డి,వేలాద్రి,శ్రీకాంత్ శంకర్,రామకృష్ణ,దేశ ప్రసన్నకుమార్,సుజాత, ధనమ్మ శిరీష, సునీత, జ్యోతి లక్ష్మి ఎల్లారావు,బాబురావు, దారెల్లి బాబురావు మహంకాళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు





**నేలకొండపల్లి, మహా:** యూరియా కోసం రైతులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని ప్రభుత్వం పట్టించుకోవాలని తెలంగాణ జన సమితి జిల్లా ఇంచార్జీ గోపగాని. శంకర్రావు కోరారు. కోదండరామ్ పర్యటన ను విజయవంతం చేయాలని కోరుతూ మండలం లో గురువారం వివిధ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... యూరియా కోసం ప్రవేశపెట్టిన యాఫ్ సాంకేతిక సమస్యలు తలెత్తున్నాయని అన్నారు. దీని వలన రైతులు యూరియా కోసం పరుగులు తీస్తున్నారని అన్నారు. యూరియా కష్టాలను తొలిగిచేందుకు వెంటనే యాఫ్ ను తొలిగించి రైతులకు సరిపడా సరఫరా చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు కోసం కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. అందులో భాగంగానే ఈ నెల 12 న నేలకొండపల్లి లో పార్టీ పాలేరు నియోజకవర్గ సమావేశంను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం కు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరామ్ హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భవిష్యత్ పోరాటాల పై రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. కావునా సమావేశం ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, బీ.రాజేందర్, తీగ రాములు, అంబటి వెంకటేశ్వర్లు, బోయిన రామనాథం, గార్లపాటి సత్యనారాయణ, కొంగర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జనవరి నెలలో 49 రోడ్డు ప్రమాదాలు జరగగా 17 మంది మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదాలు జరిగిన ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మరొక్క ప్రాణం పోకుండా తక్షణమే అవసరమైన అన్ని నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెల ప్రమాదాల వివరాలను సమీక్షిస్తూ, ప్రమాదాలకు దారి తీసే కారణాలను గుర్తించి వాటి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారుల మరమ్మతుల కోసం ప్రత్యేకంగా రోడ్డు రిపేర్ గ్యాంగ్‌ను ఏర్పాటు చేయాలని రహదారుల మరమ్మతులకు అవసరమైన సామాగ్రి పనిముట్లు వనరులపై సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రమాదాలకు కారణమయ్యే గుంతలు దెబ్బతిన్న రహదారులు సూచికల లేమి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పాఠశాలల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు రహదారి భద్రత అంశాలపై అవగాహన కల్పించే వీడియోలు చిత్రాలను ప్రదర్శించాలని ఆదేశించారు. ఎన్సీసీ విద్యార్థుల ద్వారా హెల్మెట్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వలపై క్రమం తప్పకుండా నివేదికలు అందించాలని ఎక్కడైనా రక్త కొరత ఉన్నట్లయితే వెంటనే రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి ప్రమాదాలు జరిగిన అత్యవసర సమయాల్లో బాధితులకు తక్షణ వైద్య సేవలు అందేలా వైద్య శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.



జిల్లా వ్యాప్తంగా సమగ్ర ట్రాఫిక్ మేనేజ్మెంట్ ప్లాన్ రూపొందించాలని ఎక్కడ సిగ్నల్ లైట్లు అవసరమో, డైవర్షన్లు డివైడర్లు ప్రమాద సూచికలు తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్లు వివరమైన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారులపై చేపడుతున్న మరమ్మతులు కనెక్టివిటీ రహదారుల పనులను రెండు వారాల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన ప్రదేశాల్లో నిర్ణీత కాలపరిమితిలో తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 38 బ్లాక్ స్పాట్లు, 62 ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించినట్లు వెల్లడించారు. ఈ ప్రాంతాల్లో సంబంధిత శాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి ట్రాఫిక్ నియంత్రణ భద్రతా చర్యలు అమలు చేయాలని సూచించారు. అవసరమైన చోట ట్రాఫిక్ సిగ్నల్స్ అనుమతులు ఇతర సాంకేతిక చర్యలు వేగంగా చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి డిఈ నాగేశ్వరరావు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో కదం తొక్కిన గులాబీ దళం

**వైరా టౌన్:** వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్, సీపీఎం అభ్యర్థులు విజయాన్ని కాంక్షిస్తూ గురువారం బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, వైరా మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ఆధ్వర్యంలో జరిగిన రోడ్ షో కు భారీ స్పందన లభించింది. అధిక సంఖ్య లో నాయకులు, కార్యకర్తలు పాల్గొని రోడ్ షో ను విజయవంతం చేసారు. ఈ సందర్భంగా ముందుగా వైరా ఎస్టీ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. అనంతరం పట్టణంలోని వివిధ వార్డుల్లో పర్యటించి ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థి కట్టా స్వరూప రాణి, బీఆర్ఎస్ మూడవ వార్డ్ అభ్యర్థి కారుకొండ బోసు, తొమ్మిదవ వార్డ్ సీపీఎం అభ్యర్థి గుడిమెట్ల రజితలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయా వార్డుల్లో బీఆర్ఎస్, సీపీఎం నాయకులు, కార్యకర్తలతో కలిసి రోడ్ షో నిర్వహించి ఇంటింటా ప్రచారం చేపట్టారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ "కాంగ్రెస్ బాకీ కార్డు"లను ఇంటింటికి పంపిణీ చేశారు. ప్రజలకు





ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఈ సందర్భంగా వారు విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు గుర్తు చేస్తూ మరోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి బానోత్ చంద్రావతి, సీపీఎం పార్టీ డివిజన్ సెక్రటరీ వీరభద్రం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, నియోజకవర్గ నాయకురాలు బానోత్ మంజుల, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు, వైరా రూరల్, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, సురేష్, మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు, వనమా వీశ్వేశ్వరరావు, బీఆర్ఎస్ ఖమ్మం కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, రఘునాథపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరునాయక్, బీఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, ముత్యాల వెంకట అప్పారావు, షేక్ లాల్ మొహమ్మద్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బానోత్ సక్కుబాయి, నాయకులు ఎదునూరి శ్రీను, వాకదాని కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు, వైరా పట్టణ, రూరల్ మండల నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు గొల్లపూడి హరికృష్ణ, మోరంపూడి సాయి, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, సద్దాం, విజయ్ పాల్గొన్నారు.

# కార్పోరేషన్‌పై ఎర్రజెండా ఎగరాలి

- సిపిఐ, టిడిపి, ప్రజా సంఘాల కూటమిని గెలిపించండి
- ఓట్ల కోసం మోనగాళ్లు వస్తున్నారు జాగ్రత్త
- పూటకో పార్టీ మారే కంత్రీల మాటలు నమ్మకండి
- కమ్యూనిస్టుల గెలుపుతో అభివృద్ధి వేగవంతం
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** ఈ ఎన్నికల్లో ఘనం విజయాన్ని సాధించి కొత్తగూడెం కార్పోరేషన్పై ఎర్రజెండా ఎగురవేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కార్పోరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన 57 డివిజన్ అభ్యర్థి సహేరా మహ్మద్, 56 విడిజన్ అభ్యర్థి గడ్డం శాంతిప్రియ, 55 డివిజన్ అభ్యర్థి చల్లా భాస్కర్ రావు, 28వ డివిజన్ అభ్యర్థి కోలపూరి ధర్మరాజు, 29వ డివిజన్ అభ్యర్థి మాచర్ల శ్రీనివాస్, 30వ డివిజన్ అభ్యర్థి బ్యాండు దుర్గ, 52వ డివిజన్ అభ్యర్థి బానోత్ కళావతి, 53వ డివిజన్ అభ్యర్థి బండి నర్సింహారావు, 54వ డివిజన్ అభ్యర్థి పల్లపోతు భాగ్యలక్ష్మీ విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్ల వ్యాప్తంగా అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సిపిఐ, టిడిపి, ప్రజా సంఘాల కూటమిగా పోటీలో ఉన్న సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన ఈ రెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేశామని చెప్పారు. ప్రభుత్వంతో మాట్లాడి పెద్ద ఎత్తున నిధులను తీసుకొచ్చి సమగ్రాభివృద్ధిని చేస్తామన్నారు. సిపిఐ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేయడమంటే తనకు ఓట్లు వేసినట్లే అని, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆశీర్వదించినట్లుగానే ఈ కార్పోరేషన్ ఎన్నికల్లో కూడా గెలిపించాలని తద్వారా మరింత అభివృద్ధి చేసుకునేందుకు వీలుంటుందన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై ఉండే సిపిఐకి ప్రజా సమస్యలపై ఎక్కువ అవగాహన ఉంటుందని అలాంటిది మన అభ్యర్థులే కార్పోరేటర్లుగా ఉండటం ద్వారా ప్రజలకే మేలు చేకూరుతుందని కంకి కొడవలి గుర్తుకు ఓట్లు వేసి సిపిఐ టిడిపి ప్రజా సంఘాల కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల సమయంలో పూటకో పార్టీ మారుతూ నిమిషానికో కండువా కప్పుకునే కంత్రీగాళ్లు మీ వద్దకు వస్తుంటారని కళ్లబొల్లి మాటలు చెప్పిన ఓట్లు దండుకుని ముఖం చాటేస్తారని అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు ప్రలోబాలకు లొంగకుండా మంచివారైన సిపిఐ కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. కాంగ్రెస్తో సీట్ల సంఖ్య సర్దుబాటు కాని కారణంగా సిపిఐ కూటమి 60డివిజన్ల వ్యాప్తంగా పోటీలో ఉందని ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలు అభిష్టాల మేరకు ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, దుర్గరాశి వెంకన్న, చలిగంటి శ్రీనివాస్, వైఉదయ్ భాస్కర్, భూక్యా దస్రు, కొమారి హన్మంతరావు, కందుల భాస్కర్, గెద్దాడు నగేష్, నెరేళ్ల రమేష్, మునిగడవ వెంకటేశ్వర్లు, మునిగడప పద్మ, వంగా వెంకట్, రమణమూర్తి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్ గొడ్ల ప్రభాకర్

**తల్లాడ, ఫిబ్రవరి, 05,( మహా):** గ్రామంలో జరిగే ప్రతి ఉపాధి హామీ పనులపై సంబంధిత సిబ్బంది,సెక్రటరీ నిరంతరం పర్యవేక్షణలో ఉండాలని సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ ఆదేశించారు. గురువారం అన్నారుగూడెం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించి ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం పనులను గ్రామంలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు.గురువారం ఆర్ అండ్ బి రోడ్డు నుండి స్థానికంగా ఉన్నటువంటి ఏటి చెక్ డ్యాం వరకు రోడ్డుకు ఇరువైపులా జరుగుతున్న సైడ్ డ్రైన్ పనులను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించే ప్రతి పని గ్రామానికి ఉపయోగకరంగా ఉండేలా చూడాలని సిబ్బందికి ఆయన సూచించారు. అంతేకాకుండా జరుగుతున్న పనులపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పంచాయతీ సెక్రెటరీ



కె.వెంకటేశ్వర్లు,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్,పంచాయతీ గుమస్తా రమేష్,స్థానిక రైతులు,ఉపాధిహామీ కూలీలు తదితరులు ఉన్నారు.



## గురుదేవ్ విద్యాలయ వార్షికోత్సవం నమస్కృతి ఘనంగా ప్రారంభం

**చర్ల మహా:** మూడు రోజులపాటు నిర్వహించబడే ఈ వార్షికోత్సవ కార్యక్రమాలలో భాగంగా మొదటి రోజైన ఈరోజు ముఖ్యఅతిథి,గౌరవ మండల విద్యా శాఖాధికారి పరిటాల వెంకటరమణ గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. పరిటాల వెంకటరమణ గారు ప్రసంగిస్తూ విద్యార్థులలోని నైపుణ్యాలను వెలికి తీసే ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులను ప్రతి ఒక్కరిని కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ వారిలో ఉన్నటువంటి ప్రతిభను వెలికి తీసి, ఆత్మస్థైర్యాన్ని నింపేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషదాయకం అని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్.జి.వి ప్రసాద్ గారు , అకడమిక్ కోఆర్డినేటర్స్ ఎం.వి సుబ్రహ్మణ్యం గారు మరియు జి. శ్రీనివాస్ గారు మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకటరమణ గారిని మరియు పాత్రికేయ మిత్రులను ఘనంగా సత్కరించారు. నర్సరీ నుండి రెండవ తరగతి వరకు చిన్నారులు 60 కి పైగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని, తమ ఆటపాటలతో అలరించారు. ఎంతో ఓపికగా కార్యక్రమాన్ని అధ్యంతం తిలకించి, చిన్నారులను అభినందించిన తల్లిదండ్రులందరికీ ప్రధానోపాధ్యాయులు పేరుపేరునా తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్లాస్టిక్ రహితంలో మల్లారం మార్గదర్శకం: సి.ఎం.ఓ ప్రవీణ్ కుమార్




**తల్లాడ, (మహా):** ప్లాస్టిక్ రహిత పాఠశాలగా రూపుదిద్దుకుంటున్న మల్లారం ప్రాథమిక పాఠశాల మరెన్నో పాఠశాలలకు మార్గదర్శకమని జిల్లా విద్యాశాఖ సి.ఎం.ఓ ప్రవీణ్ కుమార్ కొనియాడారు.గురువారం తల్లాడ మండలం మల్లారం ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి పొంచి ఉన్న ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకొని పాఠశాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు దత్తత స్వీకర్త దుగ్గిదేవర శ్రీరఘునందన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.పాఠశాలలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని నారాయణపురం పాఠశాలలో జరుగుతున్న భవిత కేంద్ర భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎన్. దామోదర ప్రసాద్, హెచ్.ఎం లు జాబిశెట్టి ప్రసాదరావు, బి. హరిబాబు,కె.అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

## 37వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి మల్లెల స్వప్న కుమారి





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా పాల్వంచ పరిధిలోని 37వ వార్డు నుంచి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మల్లెల స్వప్న కుమారి అన్నారు. గురువారం ఆమె వార్డులో విస్తృతంగా పర్యటించి ఓటర్లను స్వయంగా కలుసుకొని ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మల్లెల స్వప్న కుమారి మాట్లాడుతూ తాను మున్సిపాలిటీ ఎన్నికలలో 37వ వార్డు నుంచి పోటీ చేస్తున్నానని తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని పేర్కొన్నారు. గత 25 సంవత్సరాలుగా పాల్వంచ మున్సిపాలిటీ ఎన్నికలు జరగని కారణంగా పాలకమండలి లేనందున అభివృద్ధి చాలా వెనకబడిందన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు సరిగ్గా లేవని పారిశుద్ధ్యం సైతం అధ్వానంగా మారిందన్నారు. ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే తన గెలుపుకు కారు గుర్తుపై ఓటు వేయాలన్నారు. ఈ డివిజన్లో 30 సంవత్సరాలుగా స్వాతి స్కూలు పాఠశాలను నిర్వహించి ఎంతో మందిని విద్యావంతులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ ప్రాంత వాసులకు తాను సుపరిచితురాలిని అని తన భర్త మల్లెల రవిచంద్ర సిపిఐ పార్టీలో పని చేసి తరువాత టిడిపిలో టౌన్ ప్రెసిడెంట్గా జిల్లా నాయకులుగా రాష్ట్ర నాయకులుగా కూడా పనిచేసినట్లుగా పేర్కొన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ లో జిల్లా నాయకులుగా పనిచేస్తున్నారని చెప్పారు. ఇంతవరకు తాము ఎలాంటి పదవులు అనుభవించక పోయిన ఈ ప్రాంత అభివృద్ధికి పని చేసి ఉన్నామన్నారు. ఈ కార్పొరేషన్ ఎన్నికలలో తనను గెలిపించినట్లయితే గతం కంటే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## కాపా చంద్రకళ గెలుపు కోసం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విస్తృత ప్రచారం

**వైరా, ఫిబ్రవరి 5 ( మహా):** వైరా మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ వైరాలో ప్రచారం నిర్వహించారు. ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి డాక్టర్ కాపా చంద్రకళ విజయాన్ని కాంక్షిస్తూ ఆయన ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తు ఓట్లు అభ్యర్థిస్తున్నారు.. ఈ సందర్భంగా వారు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ ఎన్నికల్లో చేతి గుర్తు పై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిలుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అధికార పార్టీకి అండగా నిలవడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు పువ్వల దుర్గాప్రసాద్, బొర్రా రాజశేఖర్, డాక్టర్ కాపా మురళీకృష్ణ, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి పణితి సైదులు..



**వైరా, ఫిబ్రవరి 5 ( మహా న్యూస్):** వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో 7 వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పణితి సైదులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. గురువారం ఆ వార్డులో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించి హస్తం గుర్తుకు ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారంలో ముందున్నారు. ప్రజల నుండి అపూర్వస్పందన రావడంతో ఆయన గెలుపు ఖాయంగా కనిపిస్తుంది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చెరుకూరు చలపతి, పోటు మధు, చెరుకూరు శ్రీనివాస్, కోటేశ్వరరావు, పనితీ వెంకటేశ్వర్లు, ధారా వెంకన్న, కోవూరు నాగేశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి చిలకా చిన్నకోటయ్యకు ప్రజల నుండి అపూర్వ స్పందన



**వైరా, ఫిబ్రవరి 5 ( మహా న్యూస్):** వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో 8వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిలకా చిన్నకోటయ్య గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. స్థానికంగా ప్రజలకు అనేక సేవలందిస్తున్న తనను ఈసారి ఆదరించి గెలిపించాలని సూచించారు. ప్రజల నుండి కోటయ్యకు అపూర్వ స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అన్ని ప్రజలు అన్ని వర్గాల ప్రజలకు అందాయని, ఈసారి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏలియా, తోటపల్లి అనిల్, కన్నెగంటి భరత్, తడికమల్ల ముఖేష్, గార్లపాటి ప్రవీణ్, గార్లపాటి కెవిన్, తదితరులు పాల్గొన్నారు.

## అశ్వరావుపేట మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**అశ్వారావుపేట, మహా:** అశ్వరావుపేట మున్సిపాలిటీ మీద కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి మంత్రి పొంగులేటి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఆయన గురువారం అశ్వారావుపేట మున్సిపాలిటీ లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న తో కసలి కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షం అభ్యర్థుల విజయం కాంక్షిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసిన ఫలితాల్లో మొట్టమొదటిగా ప్రకటించిన నియోజకవర్గం ఈ అశ్వారావుపేట. అలా మొదలైన విజయప్రస్థానం ఒక్కొక్కటిగా గెలుపొందుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది అని అన్నారు.అదే ఉత్సాహంతో ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న 22 మందిలో 21 కాంగ్రెస్, మిత్రపక్షం 1సిపిఎం తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీ ఓట్లతో గెలిపించాలి అని కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్ష ఓటర్లను కోరారు. మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నేతలు కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు, ఆత్మ కమిటీ సభ్యులు, అభ్యర్థులతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సంద్భంగా పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు నిర్వహించిన బైక్ ర్యాలీ విజయవంతమై నాయకుల్లో కొత్త ఉత్సాన్నిచ్చింది. అధికారంలో ఉన్న ఎమ్మెల్యే మీకున్నడు, మంత్రిగా నేనున్నా..అశ్వారావుపేటలో ఇల్లు కట్టుకున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వడంతో పాటు ఇల్లు లేని పేదలకు ఏడెకరాలలో ఇండ్ల స్థలం కూడా చూడడం జరిగింది. అక్కడ మూడంతస్తులలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసి నిరుపేదలందరికీ అందజేస్తాం. సర్వే నెంబర్ 911లో ఎవరికైతే డాక్యుమెంట్స్ ఉన్నాయో వారందరికీ రెగ్యూలరైజ్ చేసి పట్టాలు అందిస్తాం. అదేవిధంగా 1228 నెంబర్లో సర్వే చేయించి సమస్యలను పరిష్కరిస్తాం.



ప్రజా ప్రభుత్వం లో అశ్వారావుపేట మున్సిపాలిటీలో రూ.7 కోట్ల తో మున్సిపాలిటీ భవనం, రూ.5 కోట్లతో దొంతికుంట చెరువు అభివృద్ధి, రూ.1 కోటి మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం, రూ.50 లక్షలతో టాయిలెట్స్, రూ.4 కోట్లతో సిమెంట్లు రోడ్లు రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం, రూ.5 కోట్ల 70 లక్షలతో మినీ స్టేడియం, మినీ బస్టాండు లైటింగ్ ఏర్పాటు, వంద పడకల ఆసుపత్రి, డయాలసిస్ యూనిట్లును పెంచుకోవడం, బ్లడ్ బ్యాంక్ ను కూడా ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం , ఇండ్ల క్రమబద్ధీకరణ చేసి పట్టాలు ఇవ్వడం వంటి లనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నాం, మరికొన్ని చేసుకుందాం. నేను కష్టాల్లో ఉన్నప్పుడు ఈ నియోజకవర్గ ప్రజలు అన్ని రకాలుగా నాకు అండదండలను అందించారు అందుకే ఈ నియోజకవర్గమంటే నాకు ప్రత్యేకమైన ప్రేమ. ఇంకా ఈ మున్సిపాలిటీకి ఎన్ని నిధులు అవసరమైన తప్పకుండా అందజేసే బాధ్యత నాదని, అశ్వరావుపేట మున్సిపాలిటీ మీద కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని స్థానిక ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.